పల్లె ప్రగతి పనుల పరిశీలన..

కుభీర్, డిసెంబర్ 15 : మండలంలోని సాంగ్వి, సొన గ్రామాల్లో పల్లె ప్రగతి పనులతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు పరిశీలించారు. నర్సరీ పనులను వేగవంతం చేయాలని కూలీలకు సూచించారు. సకాలంలో కూలి వస్తున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. సాంగ్వి, సొన ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలను పరిశీలించారు. తడి, పొడి చెత్త సేకరణలో జాప్యం చేయరాదని సూచించారు.

కుభీర్ : సొన అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు

సారంగాపూర్, నవంబర్ 15 : మండలంలోని సోనాపూర్, గోపాల్‌పేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన హరితహారం పనులను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి గంగాధరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలు, పొనికివనం, ఎవెన్యూ ప్లాంటేషన్, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూల్స్, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, మాట్లాడారు. హరితహారంలో ఏర్పాటు చేసిన పనులపై నిర్లక్ష్యం వహించవద్దని, మిగతా పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సరోజ, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : సోనాపూర్ వైకుంఠధామం పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి గంగాధరయ్య

ప్రతిభా పరీక్షలు విద్యార్థులకు ఉపయోగం

■ డీఈవో రవీందర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ మండలస్థాయి ప్రతిభా పాఠవ పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో గణిత ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, టీఎంఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంట అశోక్, రాష్ట్ర కార్యదర్శి నాగుల రవి గౌడ్, విజయ బాస్కర్, మునీందర్ రాజ్ తదితరులున్నారు.

నిర్మల్ అర్బన్ : ప్రశ్న పత్రాలను ఆవిష్కరిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

సోన్ ఉన్నత పాఠశాలలో..

సోన్, డిసెంబర్ 15 : సోన్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గణిత ఫోరం (టీఎంఎఫ్) ఆధ్వర్యంలో మండలస్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో గణితం ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని మండల నోడల్ అధికారి తొడిశెట్టి పరమేశ్వర్ విద్యార్థులకు సూచించారు. ఇంగ్లిష్ మాధ్యమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సోన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నరసింహ, ప్రసూన, శ్రీనజీర్, తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానంలో కడ్తాల్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రదీప్, ద్వితీయస్థానంలో పాక్‌పట్లకు చెందిన అవెజ్, తృతీయస్థానంలో సోన్ ఉన్నత పాఠశాలకు చెందిన నేహాఫిర్దోజ్ బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు తొడిశెట్టి రవికాంత్, రమాదేవి, బాపు, గణేశ్, చంద్రశేఖర్ రావు, కవిత, సౌజన్య, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బాష్యం విద్యార్థి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పట్టణంలోని బాష్యం పాఠశాల విద్యార్థి రామ్‌చరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రశాంత్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్‌స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఈ నెల 21-24 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున ఆడనున్నారని వారు తెలిపారు. రాంచరణ్‌ను పాఠశాల కరస్పాండెంట్ కౌశిక్, ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియా కపిల్, కో-ఆర్డినేటర్ స్వప్న, పీఈటీ సాయిరాజ్, గగనిత అభినందించారు.

సాఫ్ట్‌బాల్ ఆడుతున్న రామ్‌చరణ్

బాధ్యతగా చూసుకోవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : విద్యార్థులు పెద్దయ్యాక తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని రవి ఉన్నత పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో గల డవ్ వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నేడు పిల్లలు బంధాలు-బాంధవ్యాలు మర్చిపోతున్నారని, పెద్దలకు సరైన గౌరవం ఇవ్వడం లేదన్నారు. అలాంటి వాటిని విద్యార్థులు వీడాలని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

అవిశ్వాస తీర్మానంపై నోటీసులు

సారంగాపూర్, నవంబర్ 15 : సారంగాపూర్ మండల ఉపాధ్యక్షురాలు పతాని రాధ అవిశ్వాసంపై శుక్రవారం నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి మండల ప్రజాపరిషత్‌ను సందర్శించి, నోటీసులు జారీ చేశారు. వచ్చే ఏడాది జనవరి 6న మండల ప్రజాపరిషత్‌లో ఎంపీటీసీలను సమావేశ పర్చి, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సరోజకు సూచించారు. ఎంపీటీసీలు హాజరవ్వాలని కోరారు.

దివ్యాంగుల దినోత్సవం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 15 : నిర్మల్ జిల్లా బధిరులు (మూగ భాష) ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలను ప్రభుత్వం కల్పించాలని జిల్లా, రాష్ట్ర నాయకుడు సాయినాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో బధిరుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఈజీఎస్ ప్రజావేదిక

తానూర్, డిసెంబర్ 15 : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బాగంగా 2022 ఏప్రిల్ నుంచి డిసెంబర్ 16, 2023 వరకు మండలంలో నిర్వహించిన పనులపై మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఉపాధి కూలీలు, రైతులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

హెచ్ఎం వేతనంలో కోత

■ 'నమస్తే' కథనానికి స్పందన

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 15 : ఖానాపూర్ శాంతినగర్ కాలనీలోని ఒడ్డెవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ఒక రోజు వేతనంలో కోత విధించినట్లు కాంప్లెక్స్ పీజీ హెచ్ఎం సంధ్యారాణి తెలిపారు. పాఠశాలలో 'సమయ పాలన పాటించని ఉపాధ్యాయులు' అని 'నమస్తే'లో డిసెంబర్ 14న వచ్చిన కథనానికి స్పందన లభించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ ఉన్నాతాధికారుల ఆదేశాలతో సంబంధిత పాఠశాలను కాంప్లెక్స్ పీజీ హెచ్ఎం సంధ్యారాణి సందర్శించారు. హెచ్ఎం రేణుకను విచారించారు.

పాఠశాలలో విచారణ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి

జిల్లా, మండల విద్యాధికారి ఆదేశాలతో డిసెంబర్ నెల వేతనంలో ఒక రోజు కోత విధించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంజ్రత్ ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, మార్కెట్ కమిటీ వైర్మన్ రమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

పెంబి, డిసెంబర్ 15 : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి అంబాజీ సూచించారు. మండలంలోని పెంబి, యాపల్‌గూడ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఇంకుడుగుంతల నిర్మాణాలు, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

■ జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్

■ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో సమీక్ష

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 15 : అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాధి లక్షణాలున్న వారిని, అనుమానితులను కేంద్రాలకు పంపించి, వ్యాధి నిర్ధారణ చేసి, చికిత్సను వెంటనే ప్రారంభించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను సమయానుసారం గర్భిణులు, పిల్లలకు అందించాలని తెలిపారు. క్షయ సంబంధిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారులు రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, ఎన్సీడీ కో-ఆర్డినేటర్ విమల, హెల్త్ ప్రొవైడర్స్ తదితరులు ఉన్నారు.

No.1 District and Sessions Court. Latur
IN THE COURT OF Shri D.B. Mane
District Judge - 4 Latur, Latur.
NOTICE/SUMMONS IN MOTOR ACCIDENT CLAIM PETITION
M.A.C.P./212/2021
Kamlbai Namdev Masure and other 1 Vs Moin Ahemad Abdul Razak and oter 2, 16-01-2024
To,
1) Moin Ahemad Abdul Razak and oter 2 Asra colony, Nirmal Tq. Nirmal Dist. Adilabad (Telangana State) 504103
2) Timmapuram Thirumal Rao Puroshotam Rao, House No.1-33, Billoli, Mdl: Lokeshwarm, Dist. Adilabad (Telangana State) 504103
Whereas **Kamalbai Namdev Masure** has instituted a Motor Accident Claim Petition impleading you as one of the respondents, which case has been directed to be listed before this Tribunal/Court for hearing at 10.00 am. On **16-01-2024.**
Now therefore you are given notice to appear in this Tribunal/Court in person or by a pleader duly instructed (and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such questions), on the **16-01-2024 at 11:00 o'clock in the forenoon,** to answer the claim; and and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence, you shall enter such documents in a list to be annexed to the written statement.
Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence. Given under my hand and the seal of the Court, this **23-11-2023**
District Judge - 4 Latur